# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 పేజీలు : 10




## వికసిత భారత్‌తో పేద ప్రజలకు లాభదాయకం

మెదక్ ఎంపీ రఘునందన్ రావు



# పడకేసిన పారిశుధ్యం







- మురికి కాలువలు అపరిశుభ్రం.
- కాలనీలో వెలగని విద్యుత్ దీపాలు.
- వ్యాధుల బారిన పడుతున్న గ్రామస్తులు.

## సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు



- ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం..
- సంక్షేమ హాస్టల్ల వార్డెన్‌లతో సమీక్ష సమావేశం
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

## జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- రానున్న 48 గంటల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వాతావరణ ప్రతికూల ప్రభావంతో భారీ వర్షాలు కలెక్టర్
- ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు, దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



# మీడియా స్వేచ్ఛను హరించడం.. ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమే

-కూటమి ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు దిగడం సిగ్గుచేటు

-సాక్షి ఎడిటర్, జర్నలిస్టులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి..

-అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాంబాబు..

**అందోలు, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతూ.. మీడియా స్వేచ్ఛను హరించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమే, ప్రశ్నించే హక్కు, తప్పొప్పులను వెలికితీసే హక్కు సమాజంలో మీడియాకు ఉందని వారి హక్కులను, స్వేచ్ఛను హరించేలా ఏపి కూటమి ప్రభుత్వం వ్యవహరిండం సిగ్గుచేటని అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాంబాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డితో పాటు జర్నలిస్టులపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. మీడియా సంస్థలపై కేసులు పెట్టడం గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేదు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన 'సాక్షి'పై అక్కడి ప్రభుత్వం కక్షపూరిత వైఖరితో వ్యవహరించడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. మీడియా పట్ల ప్రభుత్వాలకు గౌరవం ఉండాలి. మీడియాను, మీడియా ప్రతినిధులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు ఎక్కువ రోజులు మనుగడ సాగించలేవన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని కూటమి సర్కార్ పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రచురితమైన కథనంలో ఏమైనా లోపాలుంటే వివరణ ఇస్తే సరిపోతుంది, కానీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాజకీయాలు చేయడం వలన ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు. పత్రికా స్వేచ్ఛను కాలరాస్తూ వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తున్న ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం మానుకుంటే మంచిదన్నారు. పత్రికలో ఏదైనా వార్త వస్తే దానిపై అభ్యంతరాలుంటే వివరణ కోరడం లేదా రిజాయిండార్ ఇవ్వడం ఆనవాయితీ కాగా.. అందుకు భిన్నంగా ఏకంగా అక్రమ కేసులు మోపి 'సాక్షి' జర్నలిస్టులను కోర్టుకు ఈడ్వటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగేలా, ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించేలా ఏపీ ప్రభుత్వం వ్యవహరించడం



సరికాదన్నారు. ఒక వార్త విషయంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఏకంగా ఎడిటర్ పై పోలీసు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరావతి కోసం పొన్నూరు అనే ప్రాంతాన్ని ముంచేశారు అంటూ వైఎస్సార్ సీపీకి చెందిన ఒక నాయకుడు చేసిన ఆరోపణను ఆయన వ్యాఖ్యల రూపంలోనే 'సాక్షి'లో ప్రచురించారు. దానిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అదే పత్రికాముఖంగా ఖండించాలేగానీ ఈ విధంగా పోలీస్ కేసులు పెట్టడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా మీడియా స్వేచ్ఛను హరిస్తూ పోలీస్ కేసులు పెడితే సహించేది లేదన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



కొల్చారం (ప్రజాజ్యోతి ) మండల కేంద్రం కొల్చారం పోలీస్ స్టేషన్ ముందు శనివారం నాడు ఏ ఎస్సై లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి, గుట్కా మాదక ద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయని, ఎవరైనా అక్రమ రవాణా చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. నూతన వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాల పై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. కార్యక్రమంలో, పిసి లు శంకర్ రావు , మహేష్, ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

## మనోహరాబాద్ ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు చిన్నపిల్లలకు సోకిన పట్టించుకోకపోవడం సూచనయం...

**– డాక్టర్ల సమయపాలన నిర్లక్ష్యమా లేక ఇతర సిబ్బంది కొరతన అన్న విషయాలపై ప్రజల ఆరోపణలు**



మనోహరాబాద్, సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పి హెచ్ సి ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో చిన్నపిల్లలకు సీజనల్ వ్యాధులు సోకుతుంటే డాక్టర్లు మాత్రం మాకేం పట్టనట్లుగా ఉందని వ్యవహరిస్తున్నారు. మెదక్ జిల్లాలో కుండపోత వర్షాలతో ప్రజలు అతలాకుతలమైన విషయం తెలిసిందే. అయినా మనోహరాబాద్ పీహెచ్సీ డాక్టర్లకు చీమ కుట్టినట్లయినా లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయం ఇలా ఉంటే చిన్నపిల్లలను ప్రైవేట్ ఆసుపత్రిలోకి తీసుకెళ్తే వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని చిన్నపిల్లల తల్లిదండ్రులు గోడుమంటున్నారు. ఇన్ని వర్షాలు కురుస్తుంటే ఏ గ్రామంలోనైనా సీజనల్ వ్యాధుల పట్ల మనోహరాబాద్ పిహెచ్సి ప్రభుత్వాసుపత్రి నుంచి చిన్నపిల్లలకు ఎలాంటి మందులు అందజేశారు తెలపాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కనీసం గ్రామాల్లో ఆశా వర్కర్లు కానరాగం స్థితికి చేరిందని చిన్నపిల్లలే కాకుండా పెద్దలకు కూడా వ్యాధులు సోకుతుంటే డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తూ ఏ ఏముంది ఈ వర్షం ఎక్కడైనా ఉంది. మాకైతే ప్రభుత్వ జీతాలు వస్తున్నాయి కదా అన్నట్టుగా వ్యవహరిస్తూ మనోహరాబాద్ ప్రభుత్వ పిహెచ్సి పనితీరు మార్చుకొని ప్రజల్లోకి వెళ్లి పలు గ్రామాల్లో ప్రజల బాగోగులు చూడాలని పలువురు. జిల్లా కలెక్టర్ పలుమార్లు ఆకస్మికంగా పిహెచ్సి ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన మీడియాకు తెలియకుండా కప్పిపుచ్చి తనదైన స్టైల్ లో వ్యవహరించాలని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. డాక్టర్లు జీవితాలకు తప్ప ప్రజలకు పనికిరాని పలువురు విమర్శిస్తున్నారు.

## రేణు హత్య కేసులో నిందితులు అరెస్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో రేణు అగర్వాల్‌ను హత్య చేసి పరారైన నిందితులు పోలీసులకు చిక్కారు. మూడు రోజుల గాలింపు తర్వాత వారిని జార్ఖండ్‌లో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. హత్య చేసిన తర్వాత స్కూటీపై వాళ్లు వెళ్లిన మార్గాలను సీసీ ఫుటేజ్ ద్వారా ట్రాక్ చేసిన పోలీసులు చివరకు విజయం సాధించారు. ఐదు బృందాలుగా గాలించిన పోలీసులు ఓ క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో అరెస్టు చేశారు. మొత్తం ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కూకట్‌పల్లి స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటోంది రేణు అగర్వాల్ ఫ్యామిలీ. వారి వద్ద రోషన్ అనే వ్యక్తి చాలా కాలంగా పని చేస్తున్నాడు. అతను ఈ మధ్య కాలంలోనే హర్ష అనేవ్యక్తిని పని పెట్టాడు. వంట పని కోసం అతన్ని తీసుకొచ్చాడు. అగర్వాల్ ఫ్యామిలీ ఫతేనగర్‌లో స్టీలు దుకాణం నిర్వహిస్తోంది. దుకాణానికి రేణు కుమారుడు, భర్త వెళ్లిపోయిన తర్వాత హర్ష, రోషన్ ఇద్దరు దారుణానికి ఒడిగట్టారు. డబ్బుల కోసం రేణును తాళ్లతో కట్టి, చిత్రవధ చేసి చంపేసిన నిందితులు ఇద్దరూ ఆ ఇంట్లోనే స్నానం చేసి బట్టలు మార్చొని ఆమె స్కూటీ తీసుకొని వెళ్లిపోయారు. రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్‌కు వెళ్తే పోలీసులకు చిక్కుతామని గ్రహించి క్యాబ్ బుక్ చేసుకొని జార్ఖండ్ వెళ్లిపోయారు. వారి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు క్యాబ్‌లో వెళ్లినట్టు గుర్తించారు. వెంటనే క్యాబ్ డ్రైవర్‌ను పట్టుకొని ప్రశ్నిస్తే వారంతా జార్ఖండ్ వెళ్లినట్టు చెప్పాడు. వెంటనే పోలీసులు విమానంలో జార్ఖండ్ వెళ్లారు. వారిని అదుపులోకి తీసుకున్నారు.

## డ్వాక్రా సంఘాలకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** తెలంగాణలో డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఒక్కో సంఘానికి నగదుతోపాటు చీరలు పంపిణీ చేయనుంది. ఇప్పటికే నగదు విడుదల కాగా, ఇప్పుడు చీరల పంపిణీ త్వరలోనే స్టార్ట్ కానుంది. తెలంగాణలో డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 4,079 సంఘాలకు ఈ నిధులు అందబోతున్నాయి. ఆరు కోట్ల పది లక్షల రూపాయ లను ప్రభుత్వం ఇస్తోంది. అంటే ఒక్కో సంఘానికి పదిహేను వేల రూపాయలు అందబోతున్నాయి. ఈ నిధులు ఎక్కువగా మహబూబాబాద్‌జిల్లాకు వస్తుంటే అతి తక్కువ మంచిర్యాల జిల్లా అందుకోనుంది. అక్కడ కేవలం మూడు సంఘాలకు మాత్రమే ఈ నిధులు వస్తున్నాయి. దసరా వస్తున్నందున మహిళా సంఘాలకు ఇందిరమ్మ పేరుతో చీరల పంపిణీ చేయనున్నారు. ఈ నెల 23 నుంచి ఈ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు కానుంది. ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఏటా రెండు చీరలు ఇస్తారు. ఒకటి దసరాకు ఇస్తారు. రెండోది సంక్రాతికి ఇవ్వబోతున్నారు. ఇందిరమ్మ చీరలను సిరిసిల్ల నేత కార్మికులు తయారు చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్డర్ మేరకు ఇప్పటికే యాభై లక్షలకుపైగా చీరలు నేశారు. మరో పది లక్షలు నేస్తున్నారు. ఒక్కో చీర ధర 800 రూపాయలు ఉంటుందని చెబుతున్నారు.

# చేయూత, వికలాంగుల పెన్షన్లు పెంచాలి

15న తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి

**సిద్దిపేట , సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన పెన్షన్ల పెంపు తక్షణమే అమలు చేయాలని ఎం ఆర్ పి ఎస్ , వి ఎచ్ పి ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన మండల వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడించనున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏంఎస్పి ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం, వి ఎచ్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కెమ్మసారం అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత, బీడీ కార్మికులు, వికలాంగులకు ఇచ్చే చేయూత పెన్షన్ పెంచుతానని హామీ ఇచ్చారని, కానీ అది ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. హామీ నిలబెట్టుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.పెన్షన్ పెంపు అమలు కాకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో పెన్షన్ దారుల వ్యతిరేకతను ప్రభుత్వం తప్పక ఎదుర్కోవలసి వస్తుందని స్పష్టం చేశారు.ఈ రోజు కార్యక్రమములో వి ఎచ్ పి ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజేష్, బీసీ సంఘం నాయకులు సాయి ముదిరాజ్, కుర్ర ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీహరిని కలిసిన మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులు

**తొగుట సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడల, యువజన, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్, అక్కారం సత్తయ్య, ఆధ్వర్యంలో మల్లన్న సాగర్ ముదిరాజ్ ఉమ్మడి మత్స్యకారుల సంక్షేమ సంఘం ముదిరాజ్ సభ్యులు హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా మత్సకారుల సమస్యలను విన్నవించారు. ప్రస్తుత వర్షాకాలంలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, వాగులలో పుష్కలంగా నీరు చేరినప్పటికీ ఇప్పటికీ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టలేదని, చేప పిల్లల పంపిణీని త్వరగా చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అంతేకాకుండా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రాజెక్టుల పరంగా రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులు ఉండడం వివిధ గ్రామాలలో చెరువులు, కుంటలు పెద్ద సంఖ్యలో ఉన్నందున మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోతారని వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల సంక్షేమానికి మంత్రి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



# దేవులపల్లి రమేశ్ జాతీయ సాహిత్య పురస్కారానికి ఎంపిక

**నంగునూర్, సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** నంగునూరు మండల కేంద్రానికి చెందిన, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, తెలుగు అతిథి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ కు జాతీయ స్థాయిలో శ్రీ శ్రీ కళావేదిక, "సాహితీ కిరీటి" పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీ శ్రీ కళావేదిక,మేనేజింగ్ డైరెక్టర్, కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ యువజన విభాగం, అధ్యక్షుడు, గరి మెళ్ళ రాజేంద్ర ప్రసాద్,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, తెలిపా రు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవులపల్లి రమేశ్,తెలుగు సాహిత్యానికి కృషి చేస్తున్నందుకుగాను, ఈ పురస్కారం అందిస్తు న్నట్లు తెలిపారు. ప్రపంచంలో నే అతి పెద్ద సాహిత్య సంస్థ, ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన సాహిత్య సంస్థ, నా సాహిత్య సేవలు గుర్తించి జాతీయ స్థాయిలో సాహితీ కిరీటీ పురస్కారం రావడం చాలా సంతోషమన్నారు. ఈ నెల 28 ఆదివారం హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగే సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో పురస్కారం ప్రదానం చేయునట్లు కవి, రచయిత దేవులపల్లి రమేశ్ తెలిపారు.ఈ సందర్భంగా రమేశ్ ను సాహితీ వేత్తలు పలువురు అభినందించారు.



## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ .

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 013 :** ప్రజా జ్యోతి నిరుపేద బాధిత కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తా మని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో చెరువులో పడి మృతి చెందిన పెద్దోళ్ల కరుణాకర్ మృతి చెందాడు. మృతునికి భార్య కవిత.11 నెలల కుమార్తె శన్విక ఉన్నారు. నిరుపేద కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ శుక్రవారం రాత్రి దొమ్మాట గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుని అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్ని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. దొమ్మాట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కరుణాకర్ మృతి చెందడంతో బాధిత కుటుంబం గా మిగిలిందని విచారణ వ్యక్తం చేశారు. బాధ కుటుంబానికి తన వంతు సహాయం అందించామని చెప్పారు.దాతల సహకారంతో కుటుంబానికి భవిష్యత్తులో చేయూతనిస్తామని పేర్కొన్నారు. పేదలు కష్టాల్లో ఉంటే వారి వెన్నంటే ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకొని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలతో తనకు 35 సంవత్సరాల అనుబంధం ఉందని. పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా ఎవరైనా ఆపద వచ్చిన వారికి అండగా ఉంటూ వస్తున్నామని గుర్తు చేశారు. పదవి ఉన్న లేకున్నా ప్రజల మధ్యలో ఉండాలని తన ఆకాంక్షని అన్నారు. ప్రాణం ఉన్నంతవరకు పేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మట మాజీ సర్పంచ్ గన్నమనేని మోహన్ రావు, ఉమ్మడి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు మండల బిఆర్ఎస్ నాయకులు పంజా స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు భవిష్యత్తు నిర్మాతలు

**సిద్దిపేట టౌన్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తు నిర్మాతలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా సిద్దిపేటలో ట్రాస్మా ఆధ్వర్యంలో వైశ్య భవన్లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని వివేకానంద విద్యాలయంకు చెందిన ప్రధానోపాధ్యాయులు యాళ్ల భాస్కర్ రెడ్డి, కరస్పాండెంట్ లిఖిత రెడ్డి, ఉపాధ్యాయురాలు కావేరీలను ఎమ్మెల్యే హరీష్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వృత్తులన్నింటిలో కంటే ఆదర్శమైనది ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయుడిగా కొనసాగటం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవితకు బాటలు వేయటం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.



# సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు

- ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం..
- సంక్షేమ హాస్టల్ల వార్డెన్ ల తో సమీక్ష సమావేశం
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి






**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 13 ,(ప్రజా జ్యోతి)** సంక్షేమ హాస్టళ్లు సమస్యల వలయంలో కోరుకుపోయాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గం లోని హాస్టల్ వార్డెన్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డెన్ లు హాస్టళ్ల లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ద్రుష్టి కి తీసుకెళ్లారు. సమీక్ష అనంతరం విలేకరుల తో ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను గాలికి వొదిలేయడం తో సంక్షోభం లో కూరుకుపోయాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో హాస్టళ్ల మెంటేనేన్స్ కోసం నిధులు విడుదల చేయడం జరిగేదని,నేడు చిన్న సమస్యలు కూడా పరిష్కారం చేసుకొని పరిస్థితి దాపురించిందన్నారు. తాగునీటి సమస్యలు,బాత్రూమ్ లు కూడా సక్రమంగా లేవని ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బస్తా యూరియా కోసం రైతులు నిద్ర హారాలు మాని మండలాల చుట్టూ తిరుతున్నారని రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వం కు తప్పక తగులుతుందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, పలు ప్రాంతాల్లో బస్సులు కూడా రావడం లేదన్నారు.వాహనాల్లో వెళ్ళేవారు రోడ్డు ప్రమాధాల భారిన పడుతున్నారన్నారు.పారిశుధ్యం లేక పట్టణాలు, గ్రామాలు మురికి కూపాలుగా మారాయన్నారు. కేవలం రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు చరమ గీతం పాడటం ఖాయమన్నారు. కార్యక్రమంలో అధికారులు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులు పరిష్కారం

-సిద్దిపేటలో జాతీయ లోక్ అదాలత్




**సిద్దిపేట, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి):** క్షణికావేశంలో జరిగే తప్పులు, సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ సరైన వేదికనీ ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ కే. సాయి రమాదేవి , ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి డీఎల్ఎస్ఏ సెక్రటరీ మిలింద్ కంబ్లే తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మూడు వేల ఏడు వందల ముప్పయి మూడు క్రిమినల్ కేసులు, ముప్పై తొమ్మిది సివిల్ కేసులు, పదిహేను మోటారు ప్రమాద కేసులను పరిష్కరించారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి సాయి రమా దేవి మాట్లాడుతూ ఒకసారి లోక్ అదాలత్‌లో కేసు రాజీ అయితే మళ్లీ అప్పీల్‌కు అవకాశం ఉండదని తెలిపారు.కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం వృథా కాకుండా ఒకేసారి లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల ఇరు పక్షాలకు లాభమని సూచించారు. న్యాయవాదులు పార్టీలకు సన్నిహితంగా ఉన్న కారణంగా, వారి పాత్ర అత్యంత కీలకమని, ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎన్. సంతోష్ కుమార్ , బి. సాధన ,వి. తరణి, జనార్ధన్ రెడ్డి ,సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ తో పేద ప్రజలకు లాభదాయకం

-మెదక్ ఎంపీ రఘునందన్ రావు




**సిద్ధిపేట, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) :**ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వల్ల దేశంలోని పేద ప్రజలకు విస్తృత ప్రయోజనాలు కలుగుతున్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్ లో నిర్వహించిన జీఎస్టీ అవగాహన సదస్సులో లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నా దేశం బాగుండాలి, నా దేశం విశ్వశక్తిగా ఎదగాలన్నదే ప్రధాన లక్ష్యమన్నారు.ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు లేకుండా కష్టపడి నడిపించే నిజమైన నాయకుడే దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలడని వ్యాఖ్యానించారు.ఓట్ల చోరీ గురించే మాట్లాడే వాడు దేశ ప్రధాని కాలేడని స్పష్టం చేశారు.నోట్ల చోరీ, ఓట్ల చోరీ చేసే పార్టీ కాంగ్రెస్ అని తీవ్ర విమర్శలు చేశారు.ఒకే పన్ను విధానం అమలుతో పేద ప్రజలకు లాభం చేకూరుతోందని తెలిపారు.పన్ను చెల్లించే వారి సంఖ్య అరవై ఆరు లక్షల నుండి ఎనిమిది సంవత్సరాలలో ఏళ్లలో ఒకటి పాయింటు ఐదు కోట్లకు పెరిగిందని వివరించారు.ప్రస్తుతం నెలకు రెండు లక్షల కోట్లు జీఎస్టీ వసూలు అవుతుందన్నారు. పని చేసేది మేము, కానీ బద్నాం మాకు వస్తోంది అని వ్యాఖ్యానిస్తూ, మోడీ ప్రభుత్వంపై ఉన్న విమర్శలు నిరాధారమని అన్నారు. వికసిత భారత్ లక్ష్యంతో ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు పేదల జీవితాలను మెరుగుపరుస్తున్నాయని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. వ్యాపారస్తులు స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని తద్వారా కుల వృత్తులు మెరుగవుతాయన్నారు. ప్రతి ఇంటి పైన సోలార్ ఉండాలన్నదే మోడీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరిశంకర్ గుండ్ల జనార్ధన్ తమ్మిశెట్టి వీరేశం పలు రంగాల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్నవారికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సిర్గాపూర్ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామానికి చెందిన సంజీవ్ రావ్, నాట్కరి గాలయ్య, పెద్ద కాజా మియా అనారోగ్యం నుండి కోలుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారిని పరామర్శించారు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవ్ రావ్ పాటిల్, తాజా మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, భూమ్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ రమేష్, బిఆర్ఎస్ నాయకులు హన్మంత్ రెడ్డి, కిష్టా రెడ్డి, నారాయణ రాజా మల్లయ్య, సంగమేష్, అహ్మద్ సాబ్, రహీమ్ సాబ్, అబ్బు సాబ్, జలీల్, బాబా సాబ్, నాగ భూషణం, నాగరాజు, రాములు, శ్రీశైలం, అంజయ్య బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచాలి

## ఒకే నియోజకవర్గంలో ఒకే మండలంలో వేరువేరు వేతనాలు

**కల్హే ర్. 13. సెప్టెంబర్ ప్రజా జ్యోతి** కార్మికులకు వేతనాలు పెంచకపోతే సమ్మెకు సిద్ధం ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచాలి ఒకే నియోజకవర్గంలో ఒకే మండలంలో వేరువేరు వేతనాలు కార్మికులకు వేతనాలు పెంచకపోతే సమ్మెకు సిద్ధం ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి నాగలిగిద్ద మండలంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచడంలో అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కనిపిస్తుంది అన్నారు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనీసం వేతనాలు పెంచే పరిస్థితి లేదన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని



ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఒకవేళ అధికారులు స్పందించకపోతే రానున్న కాలంలో సమ్మె చేయడానికి సిద్ధపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్ మిషన్ భగీరథ కార్మికులు నగేష్ శివరాజ్ అశోక్ కాశీనాథ్ శంకరప్ప మల్లికార్జున్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రానున్న 48 గంటల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వాతావరణ ప్రతికూల ప్రభావంతో భారీ వర్షాలు కలెక్టర్

ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు, దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 13**జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధుల యందు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. కౌడిపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలనలో కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి మంగళవారం కౌడిపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల సిబ్బంది హాజరు పట్టికను ఓపి రిజిస్టర్ మందుల నిల్వ ల గదిని పరిశీలించారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని బాధ్యత రాహిత్యంగా విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న 48 గంటల్లో వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించిన మేరకు స్వీయ రక్షణ పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంజీర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని,సూచించారు. గడిచిన 15 రోజుల నుంచి అడపా దడప భారీ వర్షాలు కురుస్తున్నాయని లో లైన్ కాజు వేలు కల్వర్టులు, వరద ప్రవాహం ఉన్న వాటిని ప్రజలు దాటేయత్నం చేయొద్దని, దురదృష్టవశాత్తు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హితవు పలికారు ఉరుములు మెరుపు లు వచ్చి పిడుగులు పడే అవకాశం ఉన్నప్పుడు చెట్ల



కింద ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు.. వర్షాలు పెద్ద ఎత్తున ఉన్నాయి కాబట్టి ప్రజలకు సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవకు ఉండకుండా చూసుకుంటూ స్వీయ రక్షణ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వలన యువ రైతు మృతి.

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి ఎస్



**కల్హే ర్. 13. సెప్టెంబర్ ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మార్డి గ్రామానికి చెందిన యువరైతు చింతల భూమయ్య తండ్రి చింతల అంజయ్య వయసుట35ఊ ముదిరాజ్, వృత్తి. వ్యవసాయఓ పనులను నిమిత్తం సొంత వాహనమైన ద్విచక్రం వాహనం పై ఈ రోజు పని నిమిత్తం మార్డి గ్రామం నుండి కృష్ణాపూర్ గ్రామం వైపు ఉన్న పొలం వద్దకు వెళుతూ కృష్ణాపూర్ గ్రామ శివారు నందు ఒక గుర్తు తెలియని ఆటో డీ కొనడం వలన స్పాట్ లోనే మృతి చెందడం జరిగింది. సమా చారం అందుకున్న పోలీసులు జరిగిన సంఘటనపై విచారణ చేస్తూ మృతుని యొక్క వివరాలను దుర్ఘటకు సంబంధించిన వివరాలను సేకరించడం జరుగుతుంది శవ పంచనామ కొరకు నారాయణ ఖేడ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించడం జరిగిందని శవపంచనామా అనంతరం వారి బంధువులకు అందించడం జరుగుతుందని తెలిపారుతి వివరాలు తెలిపిన తర్వాత కేసు నమోదు చేస్తామని సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. జరగరాని ఘోరం జరగడం వలన మృతుని కుటుం బంలో ఇంటిని పోషించే వాడే చనిపోవడం వలన అతని భార్య పిల్లలు బంధువులు వర్ణాతీతంగా దుఃఖ సముద్రంలో ఉన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యోనో యాప్ కు సంబంధించిన సందేశాలతో వినియోగదారులు జాగ్రత్త :

ఎస్ఐ మధుసూదన్ రెడ్డి.ఎస్



**కల్హే ర్. 13. సెప్టెంబర్ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్లేరు లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు సంబంధించిన యోనో సంబంధించిన సందేశాలు సామజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయని వాటిని డౌన్లోడ్ చేయవద్దని కల్హేర్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి సూచించారు. గత రెండు మూడు రోజులుగా సామజిక మాధ్య మాల్లో వస్తున్నందున జాగ్రత్తగా ఉండాలని ఇన్స్టాల్ చేస్తే ఫోన్ హ్యాక్ అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏదైనా గ్రూప్లో వస్తే వెంటనే తొలగించాలని, ఆ నంబర్ కూడా తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరు ఇటు వంటి సందేశాలను పూర్తిగా విస్మరించాలని ఏదైనా అవసరమైన సంభాషణ గాని ఓటీపీ గాని వస్తున్నట్టు ఎవరైనా మాట్లాడితే అట్టి వారికి తమ సంబంధించిన వివరాలు ఇవ్వకూడదని పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఇలాంటి సందేశాలు నమ్మవద్దని ఆయన తెలిపారు

# నర్సింగ్ ఉద్యోగులుగా స్థిరపడి ప్రజలకు సేవలు అందించాలి

## ప్రగతి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రథమ సంవత్సర ఎం పి హెచ్ డబ్ల్యు వేడుకలు

### ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



**గజ్వేల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ప్రగతి జూనియర్ కళాశాల గజ్వేల్ యం. పి.హెచ్.డబ్ల్యు ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు క్యాపింగ్ వేడుకల కార్యక్రమాన్ని స్థానిక కోలా అభిరామ్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డా,,యాదవరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి విద్యా కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థినులను అభినందించారు. మీరు ఎంచుకున్న నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైనదని, భాద్యతతో కూడుకొన్నదని..మీరు భవిష్యత్తులో ఈ వృత్తిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ అంబాదాస్  మాట్లాడుతూ నేటి నుండి నర్సింగ్ వృత్తిలో ప్రవేశిస్తున్న విద్యార్థినులను అభినందించారు.

**కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి మాట్లాడుతూ...**

విద్యార్థినులు కష్టపడి చదువుకొని,భవిష్యత్తులో నర్సింగ్ వృత్తి లో బాగా రాణించి ప్రజలకు సేవ చేయాలని కోరారు. స్పెషల్ గెస్ట్ గా నర్సింగ్ ఆఫీసర్ వరలక్ష్మి  హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ..భవిష్యత్తులో మీరు నర్సింగ్ ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నర్సింగ్ ఉపన్యాసకులు సంధ్య,నిరీక్షణ భాస్కర్ రెడ్డి బిక్షపతి అనిల్,కృష్ణ,కనకరాజు సాయినాథ్ భానుచందర్ సంతోషికుమారి అస్మా ఖానమ్, భాస్కర్,రవి పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు




**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :**చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ధైర్యవంతురాలని, ఆమె పోరాటం ఈనాటి తరాలకు స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రైతులు, కూలీలు, పేదల కోసం ఐలమ్మ చేసిన పోరాటం సామాజిక న్యాయం కోసం సాగిన ఒక మహత్తర ఉద్యమమని గుర్తు చేశారు. సమాజంలో మహిళల స్థానం, గౌరవం పెంపొందించడంలో ఐలమ్మ త్యాగాలు మరువరానివని, అలాంటి స్ఫూర్తిని ప్రతి తరానికి చేరవేయాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు...ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం తెలంగాణ గర్వకారణమే కాకుండా, దేశవ్యాప్తంగా అణగారిన వర్గాల పోరాట చిహ్నమని అన్నారు. రాబోయే తరాలు ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో చింతమడక గ్రామంలోని పాత ఇండ్లను కూలగొట్టి కొత్తగా డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించిన నేపథ్యంలో, కొంతమంది ఇండ్లను కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేసారని, ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయకపోవడంతో వారు మధ్యలోనే వదిలేసారని, ఇప్పటికైనా ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని హరీష్ రావు ను కోరారు. అనంతరం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమములో మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు  హంసకేతన్ రెడ్డి , నరేష్ ,రజక సంఘం నాయకులు  గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు



**సిద్దిపేట, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి)**మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ హెచ్చరిం చారు. సిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో  మద్యంసేవించి వాహనాలు నడిపిన ఎనభై ఐదు మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేసి, న్యాయ స్థానానికి హాజరు పరచగా, సిద్దిపేట ఒకటవ అదనపు జ్యుడీషి యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి.తరణి విచారణ జరిపి మొత్తం డెబ్బై రెండు వేల ఆరు వందల రూపాయలను  జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని సూచించారు. ప్రజల భద్రత కోసం ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## విద్యాభివృద్ధి చేయుతా అభినందనియం



**కొండపాక సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:** పేద విద్యార్థుల విద్యాభివృద్ధి  జేమ్ అకాడమీ చేస్తున్న చేయుతా అభినందనియం అని కుకునూర్ పల్లి మండల విద్యాధికారి బచ్చలి సత్యయ్య అన్నారు. ఇంజనీరింగ్ మెడిసిన్ ప్రవేశ పరీక్ష కోసం చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కొచింగ్ అందించేందుకు కుకునూర్ పల్లి మండల కేంద్రంలో బోబ్బయిపల్లి గ్రామానికి  చెందిన రిటైర్డ్ఏఈ  గౌరీశెట్టి విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా జేమ్ ఆకాడమిని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసినా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని కుకునూర్ పల్లి ప్రాంత వాసులు సద్విని యోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, క్రిష్ణప్రసాద్ సిఆర్పి సంతోష్ విద్యార్థులు తదితరులు ఉన్నారు

## ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన మర్కూక్ నేతలు



**మర్కూక్ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి )** బి ఆర్ఎస్ రాష్ట్ర నేత ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తల్లి వజ్రమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మర్కూక్ మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్  కాంగ్రెస్ నేతలు శనివారం జగదేవపూర్ మండలం దౌలాపూర్ ప్రతాపరెడ్డి స్వగృహంలో వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతాపరెడ్డి సోదరులు సంజీవరెడ్డి శ్రీనివాసరెడ్డిని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# రాయపోల్ లో పడకేసిన పారిశుద్ధ్యం

-మురికి కాలువలు అపరిశుభ్రం.


-కాలనీలో వెలగని విద్యుత్ దీపాలు.

వ్యాధుల బారిన పడుతున్న గ్రామస్తులు.









**రాయపోల్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** అసలే వర్షాలు కురుస్తున్న కాలంమురికి కాలువలు అపరిశుభ్రంగా ఉండడంతో పాటువీధులన్నీ వర్షపు నీటితో నిండిఇళ్ల మధ్యనే పెంట కుప్పలు ఉండడంతో దోమలు సైరవిహారం చేస్తున్నాయి. దీంతో గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారు. రాయపోల్ మండల కేంద్రంలో పారిశుద్ధ్యం పడకేసింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇళ్ల మధ్యనే పెంటకుప్పలు ఉన్నాయని. మురికి కాలువలు తీయడం లేదని, మంచినీటి పైపులు మురికి కాలువలో ఉన్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ఇటీవల గ్రామంలో ఒకరికి డెంగు లక్షణాలు వచ్చాయని పుకార్లు వచ్చాయి. అలాగే సీజనల్ వ్యాధులు ఉండటం వలన గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. మురికి కాలువలు సరిగా లేకపోవడంతో వర్షపు నీరు రోజుల తరబడి ఇండ్ల మధ్యన నిలిచిపోవడంతో నిత్యం దోమలు సైరా విహారం చేస్తున్నాయని. గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల ప్రత్యేక అధికారులు చూసి చూడనట్లుగా వ్యవరిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు. గ్రామాలలో మురికి కాలువలు నిండి ఇండ్లలోకి నీళ్లు రావడంతో చాలా ఇబ్బందులు పడుతూ అధికారులకు తెలిపిన పట్టించుకోక పోవడంతో గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతిసారి ఎన్నికల్లో నాయకులు హామీ ఇస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం మారడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలు పడితే మొత్తం జలమయంగా మారి ఇండ్లలోకి నీరు వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో కూడా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని. అధికారులు పత్తా లేకుండా పోయారని. ఇబ్బంది ఉన్న పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. మురికి కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని. పలు గ్రామంలో పలు కాలనీలలో విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల అంధకారంలో మగ్గుతున్నాయి. మండల తహసీల్దార్ కార్యాలయం ముందే మురికి కాలువలలో పచ్చిగడ్డి పెద్ద ఎత్తున మొలకెత్తి అద్వానంగా మారింది. గతంలో పలుమార్లు అధికారులు నాయకులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యహరిస్తున్నారని నాయకులు కూడా పట్టించుకోక పోవడంతో తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలనో అర్థం కావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో తక్షణమే మురికి కాలువల నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## ఎంపీ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు


-పాల్గొన్న సిద్దిపేట బిసి సంఘ నేతలు



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్13(ప్రజాజ్యోతి):-**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య జన్మదినం వేడుకల్లో పలువురు సిద్దిపేట బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్, సురేష్, నరేష్, శ్రీనులో పలువురు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కృష్ణయ్య చేసిన సుదీర్ఘ పోరాటం స్ఫూర్తి ఫలితమేనన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

– దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 13 ,(ప్రజా జ్యోతి)**ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు ఒక వరం లాంటిదని, ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి బాధితులకు సీఎంఆర్ఎఫ్ కు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క నిరుపేద సిఎంఆర్ ఎఫ్ సహాయ నిధిని వినియోగించుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గణపతి కుంటలో మెట్ల పనులు షురూ

పనులను ప్రారంభించిన కౌన్సిలర్



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):-**పట్టణంలోని ఏడవ వార్డులో గణపతి కుంటలో బతుకమ్మల నిమజ్జనాల కోసం శాశ్వత మెట్లనిర్మాణ పనులను శనివారం నాడు ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి మెట్ల నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎన్నో యేండ్లుగా ఆ ప్రాంత మహిళలు గణపతి కుంటలోనే బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ చెరువులోకి వెళ్ళడానికి సరైన మెట్ల సౌకర్యం లేకపోవడం సమస్యగా మారింది. ఎన్నికల్లో గెలిచిన నాటి మెట్ల నిర్మాణాన్ని చేపట్టాలని కౌన్సిలర్ ప్రయత్నం ఫలించింది. రాష్ట్రమంత్రులు వివేక్ వెంకట స్వామి, పొన్నం ప్రభాకర్ ల సహకారముతో వార్డు ప్రజలు కోరిన కోరికను నెరవేర్చారు. రాబోయే బతుకమ్మ పండుగ నాటికి మెట్ల నిర్మాణం పూర్తి అవుతుంది, వార్డులోని మహిళలు గణపతి కుంటలోనే బతుకమ్మలను నిమజ్జనం చేసుకునే అవకాశం ఉంటుందని కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువు ప్రాంతాన్ని శుభ్రపరచటం జరిగిందని, గడ్డి, పొదలను తొలగించినట్లు తెలిపారు. మెట్ల నిర్మాణానికి సహకరించిన మంత్రులు వివేక్ వెంకట స్వామి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..

# సమస్యల పరిష్కారానికి కృషి

-టి.ఎన్.జి.ఓ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్



**సిద్దిపేట,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి):-** జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్య లను ఎప్పటికి అప్పుడు పరిష్కారం అయ్యే విధముగా చూస్తామని టి ఎన్ జి ఓ ల జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ తెలిపారు.శనివారం నాడు వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం సిద్దిపేట జిల్లా సర్వసభ్య సమావేశం పబ్లిక్ సర్వెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ కార్యదర్శి విక్రమ్ రెడ్డి, తెలంగాణ వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ మాట్లాడారు.డైట్ చార్జీలకు సంబంధించిన బిల్లులు వెంటనే వచ్చే విధంగా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పిస్తామని, ప్రమోషన్ల విషయంలో రాష్ట్ర అధ్యక్షులు జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని కమిషనర్ మాట్లాడడం జరిగిందని, అతి త్వరలో పదోన్నతుల ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. జిల్లాలో సమస్యలు ఉంటే కచ్చితంగా టీఎన్జీవో సంఘం వద్దకు తీసుకొని రావాలని టీఎన్జీవో సంఘమంటేనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ఆలోచించే సంఘమని మనమందరం సంఘం కోసం పాటుపడాలని ,అదేవిధంగా కామన్ మెనూ లో ఎదురవుతున్న సమస్యల ను కలెక్టర్ దృష్టికి మరోసారి తీసుకెళ్తానని తెలుపడం జరిగింది. ఉద్యగులకు సంబంధించిన పి.ఆర్.సి, డి ఏలు, పెండింగ్ బిల్లులు క్లియర్ అయ్యే విధంగా టి ఎన్ జి ఓ కేంద్ర సంఘ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అన్ని సంక్షేమ శాఖల్లో ఉన్న సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం అయ్యే విదంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, షెడ్యూల్ ట్రైబల్ కి సంబంధించిన ఆఫీసును సిద్దిపేటలో ఏర్పాటు చేయాలని ఇట్టి విషయం రాష్ట్ర మంత్రి వర్యులకు నివేదిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కామన్ మెనూ మార్పులు చేర్పులు కూడా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, షెడ్యూల్ క్యాస్ట్ వెనుకబడిన తరగతులు, ట్రైబల్ వెల్ఫేర్ లో ఉన్నటువంటి పిల్లలందరికీ కూడా అన్ని విషయాలలో కూడా కామన్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ,ఇట్టి విషయాన్ని కేంద్ర సంఘం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహులు, సునీల్, నరేష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, సామల సత్యనారాయణ, సందిరి రాజు, పోతుల సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# గుగ్గిళ్ల గ్రామంలో అపర్ణ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం






**బెజ్జంకి సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో "ఎడపెల్లి అపర్ణ ఫౌండేషన్" ఆధ్వర్యంలో శనివారం రోజున, సన్ రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంకు గ్రామస్థుల నుండి అపూర్వ స్పందన లభించింది. గుగ్గిళ్ళ, తిమ్మాయ్య పల్లి గ్రామస్థులకు ఉచిత మధుమేహ, రక్త పరీక్షలతో పాటు గుండెకు సంబందించిన ఈసీజీ పరీక్షలను నిర్వహించి, సుమారు 200 మందికి ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా వైద్య శిబిరంను ప్రారంభించిన మాజీ సర్పంచ్ విశ్వజు నాగభూషణం, గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఆరోగ్య పరంగా వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన అపర్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎడపెల్లి హరీష్ హైకోర్టు న్యాయవాదికి, సహకరించిన సన్ రైజ్ హాస్పిటల్స్ యాజమాన్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది ఎడపెల్లి హరీష్, మాజీ సర్పంచ్ నాగభూషణం, సివిల్స్ మెంటర్ "నా గమ్యం ఐఎఎస్" పుస్తక రచయిత నారోజు శంకరాచారి, గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు, సన్ రైజ్ హాస్పిటల్స్ ఇంచార్జి కె.రాజేందర్, డాక్టర్ గాయత్రి, వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి సిద్దిపేటలో అవగాహన కార్యక్రమం

ప్రతి ఒక్కరు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్స్ , తెలంగాణ ఈగల్ సోల్జర్స్ రాధారి నాగరాజు, నవీన్ కుమార్ లు అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని ఇందిరా నగర్ ఉన్నత పాఠశాలలో అర్బన్ ఎం ఈ ఓ రాజప్రభాకర్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలవకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకం ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కుటుంబాలను కూడా దుర్భర పరిస్థితుల్లోకి నెడుతుందని వివరించారు. ఒకసారి అలవాటు పడ్డాక బయటపడటం చాలా కష్టమని, సోషల్ మీడియా, చెడు స్నేహితుల ప్రభావం నుంచి దూరంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి ఉంచి సమయానుకూలంగా సలహాలు ఇవ్వాలని కోరారు.విద్యార్థులు క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ నాకర్ రెడ్డి, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే

-మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్ధిపేట , సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి :** ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో నలభై ఏడు వేల విద్యార్థులు తగ్గారని, అయినా రెండు లక్షల మంది పెరిగినట్లు ప్రభుత్వం అబద్ధాలు చెబుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట ఎన్జీవో భవన్‌లో టిఎన్జీవో ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించిన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్మానం పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు, విద్యార్థులకు ఆశీస్సులు తెలిపారు. భవన్‌తో తనకు రెండు దశాబ్దాల అనుబంధం ఉందని, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తనకు ఉండాలని కోరుకున్నారు. డీఏలు, పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వమంటే డబ్బులు లేవని సీఎం చెబుతున్నారని, కానీ మరోవైపు లక్ష కోట్ల రూపాయల టెండర్లు పిలుస్తున్నారని ప్రశ్నించారు.ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అని విమర్శించారు.పిఆర్సి ఇవ్వడంలో తెలంగాణ దేశంలో బెస్ట్‌గా నిలిచిందని, కానీ ఇప్పుడు ఆ మాటే లేని పరిస్థితి ఏర్పడిందన్నారు.కాళేశ్వరం కూలిందంటూనే మల్లన్న సాగర్ నుంచి గోదావరి నీళ్లు పోసేందుకు ఏడు వేల కోట్ల టెండర్లు పిలిచారని అన్నారు.జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ, ఆర్ అండ్ బి, గురుకుల పాఠశాలలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు సహా లక్ష కోట్ల టెండర్లను పిలుస్తూ ఉద్యోగులకు మాత్రం పైసలు లేవని చెప్పడం దారుణమన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ఆపారని, సీఎం బ్రేక్‌ఫాస్ట్, రాగి జావా పథకాలను నిలిపేశారని విమర్శించారు.వెటర్నరీ కాలేజీని కొడంగల్‌కు తరలించడం తగదని, సగం కట్టిన కాలేజీని ఎవరు ఎత్తుకుపోతారని ప్రశ్నించారు.సిద్దిపేట నాలుగు జిల్లాలకు కూడలి కాబట్టి వెయ్యి పడకల ఆసుపత్రి తప్పనిసరిగా పూర్తి చేయాలని కోరారు.ప్రభుత్వం మారినా ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన పనులను ఆపకూడదని, సిద్దిపేటలో మిగిలిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## సీనియర్ నేత కర్ర శ్రీహరి ఆకస్మిక మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం



**కోహెడ, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి ఆకస్మిక మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నో పదవులు చేపట్టి ప్రజల కోసం నిబద్ధతతో సేవలందించిన ఆయనను మంత్రి స్మరించుకున్నారు. కర్ర శ్రీహరి మృతి గ్రామ ప్రజలకు, జిల్లాకు తీరని లోటు అని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.